ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 03.07.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపు రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాలలో పర్యటిస్తారు. ఈ సందర్భంగా వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు.
2. 2047 నాటికి **'వికసిత్ భారత్'** లక్ష్యాలను సాధించడానికి ప్రభుత్వ విభాగాలన్నీ కలిసికట్టుగా పనిచేసే సమర్థవంతమైన విధానం అవసరమని కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు.
3. దేశంలోని ప్రతి జిల్లాను ఎగుమతి కేంద్రంగా మార్చాలని ప్రభుత్వం యోచిస్తోందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ చెప్పారు.
4. . రేపటి వరకు గుజరాత్, కొంకణ్, గోవా, మధ్య మహారాష్ట్ర, ఒడిశా, పశ్చిమ మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంటూ భారత వాతావరణ శాఖ 'రెడ్ అలర్ట్' ప్రకటించింది.

**PM VISIT- RAJASTHAN/GUJARAT**:

ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపు రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాలలో పర్యటిస్తారు. రాజస్థాన్ పర్యటనలో భాగంగా, ప్రధానమంత్రి- జోధ్‌పూర్ విమానాశ్రయంలో కొత్త టెర్మినల్ భవనాన్ని ప్రారంభిస్తారు. 480 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్ట్, ఏటా 20 లక్షల మంది ప్రయాణికులకు సేవలు అందిస్తుంది. జోధ్‌పూర్‌లో అత్యాధునిక 'ఉడాన్' పథకాన్ని కూడా ప్రారంభిస్తారు. ఏవియేషన్ ఆధారిత అభివృద్ధి తదుపరి దశను వేగవంతం చేయడం ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం. సమగ్రమైన సుస్థిరమైన విమాన అనుసంధానాన్ని నిర్ధారించడానికి రూపొందించిన పలు వ్యూహాత్మక అంశాలపై ఈ పథకం దృష్టి సారిస్తుంది. తన పర్యటనలో భాగంగా, రాజస్థాన్‌లోని బాలోత్రాలో సుమారు 1.06 లక్షల కోట్ల రూపాయల విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. దేశ ఇంధన పెట్రోకెమికల్ రంగంలో ఒక మైలురాయిగా నిలిచే, భారతదేశపు మొట్టమొదటి గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ రిఫైనరీ-కమ్-పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌ను బాలోత్రాలోని పచ్‌పద్రా వద్ద దేశానికి అంకితం చేస్తారు. జైపూర్ మెట్రో రైల్ ప్రాజెక్ట్ ఫేజ్-2 కి కూడా మోదీ శంకుస్థాపన చేస్తారు. దీని మొత్తం వ్యయం 13 వేల కోట్ల రూపాయలకు పైగా ఉంటుంది. **రాజస్థాన్ ప్రభుత్వంలోని వివిధ శాఖలలో ఎంపికైన సుమారు 54 వేల మంది యువతకు ప్రధానమంత్రి నియామక పత్రాలను అందజేస్తారు**. అనంతరం సాయంత్రం, ప్రధానమంత్రి గుజరాత్‌ను సందర్శిస్తారు. అక్కడ సానంద్‌లోని 'సీజీ సెమీ అవుట్‌సోర్స్‌డ్ సెమీకండక్టర్ అసెంబ్లీ అండ్ టెస్ట్' కేంద్రాన్ని ప్రారంభిస్తారు. ఈ కేంద్రంలో వాణిజ్యపరమైన ఉత్పత్తి ప్రారంభం కావడం అనేది భారతదేశపు

సెమీకండక్టర్ తయారీలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. గ్లోబల్ సెమీకండక్టర్ వాల్యూ చైన్‌లో భారతదేశ స్థానాన్ని బలోపేతం చేయడంలో ఇది ఒక పెద్ద ముందడుగు. దీనిని 7 వేల 500 కోట్ల రూపాయలకు పైగా మొత్తం పెట్టుబడితో అభివృద్ధి చేశారు.

**NSD**

## JITENDRA SINGH-DAKSH

2047 నాటికి **'వికసిత్ భారత్ '** లక్ష్యాలను సాధించడానికి ప్రభుత్వ విభాగాలన్నీ కలిసికట్టుగా పనిచేసే సమర్థవంతమైన విధానం అవసరమని కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు. న్యూఢిల్లీలో సీనియర్ పబ్లిక్ సెక్టార్ ఎగ్జిక్యూటివ్‌ల కోసం ఏర్పాటు చేసిన మూడవ బ్యాచ్ **'DAKSH'** నాయకత్వ అభివృద్ధి కార్యక్రమాన్ని కేంద్రమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా జితేంద్రసింగ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ రంగ సంస్థల కోసం తర్వాతి తరం నాయకత్వాన్ని తయారు చేయడంలో కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ , సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ బ్యాచ్‌లో మహిళా అధికారుల ప్రాతినిధ్యం పెరగడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ చైర్‌పర్సన్ ఎస్. రాధా చౌహాన్ మాట్లాడుతూ , ఈ శిక్షణలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , సరికొత్త సాంకేతికతలను చేర్చినట్లు తెలిపారు. 'DAKSH' కార్యక్రమం

ప్రభుత్వ రంగ సంస్థలలో తర్వాతి తరం నాయకత్వాన్ని తయారు చేయడానికి, సంస్థాగత సామర్థ్యాలను బలోపేతం చేయడానికి ఎంతగానో దోహదపడుతుందని స్పష్టం చేశారు.

**NSD**

**RAJIV RANJAN-PANCHAYATI RAJ WORKSHOP**

కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ 16వ ఆర్థిక సంఘం సిఫార్సులపై చర్చించేందుకు న్యూఢిల్లీలో రాష్ట్ర పంచాయతీ రాజ్ మంత్రుల జాతీయ సదస్సును నిర్వహించింది. ఈ కమిషన్ కింద గ్రామీణ స్థానిక సంస్థల కోసం 4 లక్షల 35 వేల 236 కోట్ల రూపాయలను సిఫార్సు చేసినట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇది 15వ ఆర్థిక సంఘం కేటాయింపుల కంటే దాదాపు 84 శాతం ఎక్కువ. కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ మాట్లాడుతూ, ఇందులో 80 శాతం ప్రాథమిక నిధులు, 20 శాతం- పనితీరు ఆధారిత నిధులు ఉంటాయని పేర్కొన్నారు.

**byte: Rajiv ranjan**

18 రాష్ట్రాల మంత్రులు హాజరైన ఈ సదస్సు ద్వారా 2.76 లక్షల గ్రామీణ స్థానిక సంస్థలు లబ్ధి పొందనున్నాయి. పంచాయతీలను డిజిటలైజ్ చేయడం, వాటి సొంత ఆదాయ వనరులను పెంచి స్వయం సమృద్ధిగా మార్చడమే దీని ప్రధాన ఉద్దేశం.

**NSD**

**PM-INDONESIA AUSTRALIA NEW ZEALAND VISIT**

ప్రధానమంత్రి  నరేంద్ర మోదీ   సోమవారం నుం చి ఇండోనేషియా ,  ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాలలో ఆరు రోజుల పాటు పర్యటి స్తారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ కార్యదర్శి రుద్రేంద్ర టాండన్   ప్రధానమంత్రి పర్యటన వివరాలను    వెల్లడించారు. మొదటి విడతగా ఈ నెల  6 నుంచి 8 వరకు మోదీ ఇండోనేషియాలో పర్యటించి , జకార్తాతో పాటు చారిత్రక నగరమైన యోగ్యకర్తాలోని ప్రాంబనన్ ఆలయ సముదాయాన్ని సందర్శిస్తారు. ఆ తర్వాత  8 నుంచి 10 వరకు ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో జరిగే  3వ ఇండియా-ఆస్ట్రేలియా వార్షిక సదస్సులో పాల్గొంటారు. చివరిగా జులై 10, 11 తేదీల్లో న్యూజిలాండ్‌లో పర్యటిస్తారు. కాగా, గత 40 ఏళ్లలో ఒక భారత ప్రధాని న్యూజిలాండ్‌ను సందర్శించడం ఇదే తొలిసారి కావడం విశేషం.

**NSD**

**GOYAL-TRADE MEETING**

**దేశంలోని ప్రతి జిల్లాను ఎగుమతి కేంద్రంగా మార్చాలని ప్రభుత్వం యోచిస్తోందని  కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ చెప్పారు.** న్యూఢిల్లీలో జరిగిన 'బోర్డ్ ఆఫ్ ట్రేడ్' సమావేశంలో మాట్లాడుతూ మంత్రి.. ఈ ఏడాది నిర్దేశించుకున్న 1 ట్రిలియన్ డాలర్ల ఎగుమతుల లక్ష్యాన్ని సాధించే దిశగా భారతదేశం సరైన పంథాలో పయనిస్తోందని అన్నారు. మొదటి త్రైమాసికంలోనే వార్షిక ఎగుమతుల్లో దాదాపు 15 శాతం నమోదయ్యాయని పేర్కొన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు మార్గదర్శకత్వం వహించడానికి ప్రత్యేక నోడల్

అధికారులను నియమిస్తామని స్పష్టం చేశారు. ఒమన్, స్విట్జర్లాండ్, యూఏఈ, యూకేలతో కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను (FTA) ఎగుమతిదారులు పూర్తిగా ఉపయోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

BITE: GOYAL

**NSD**

**DAY- IMD WEATHER**

దేశంలోని పలు రాష్ట్రాలకు భారత వాతావరణ శాఖ భారీ వర్ష సూచన జారీ చేసింది. రేపటి వరకు గుజరాత్, కొంకణ్, గోవా, మధ్య మహారాష్ట్ర, ఒడిశా, పశ్చిమ మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంటూ 'రెడ్ అలర్ట్' ప్రకటించింది. దీనితో పాటు ఉత్తరప్రదేశ్, బిహార్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, గంగా నదీ పరివాహక పశ్చిమ బెంగాల్, జమ్మూ కాశ్మీర్, లడఖ్, ఈశాన్య రాష్ట్రాలలో కూడా భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎమ్‌డీ తెలిపింది. ఛత్తీస్‌గఢ్, తూర్పు మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, విదర్భ ప్రాంతాలలో ఉరుములు, మెరుపులతో కూడిన పిడుగులు పడే అవకాశం ఉంది. అలాగే ఢిల్లీ, హర్యానా, పంజాబ్,

చండీగఢ్, రాజస్థాన్, జార్ఖండ్, అండమాన్ నికోబార్ దీవులలో బలమైన ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. మరోవైపు అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ రాష్ట్రాలలో సోమవారం వరకు ఉక్కపోత, వేడి వాతావరణం కొనసాగుతుందని పేర్కొంది.

**NSD**

**EVE FIFA WORLD CUP**

In the FIFA World Cup, Australia will take on Egypt in a Round of 32 match at Arlington in US tonight. In other Round of 32 matches, Argentina will face Cabo Verde at Miami Gardens while
Colombia will clash with Ghana at Kansas City Stadium tomorrow morning.

Switzerland, Spain, Portugal, Belgium, the United States, England, Mexico France, Norway, Canada, Morocco, Brazil and Paraguay have already advanced to the Round of 16.

Switzerland defeated Algeria 2-nil in the Round of 32 in Vancouver, Canada this morning. Portugal also advanced to the Round of 16 beating Croatia 2-1 in their Round of 32 match in Toronto. Spain defeated Austria 3-nil in the Round of 32 at Los Angeles Stadium in US. **<><><>**

<<<>>> **PARAS/NET/CB/1712**

**SANJIO** **EP-I** **03.07.2026**

**GOYAL-TRADE MEETING**

Commerce and Industry Minister Piyush Goyal today said that India is on track to achieve one trillion dollar export targets for the year, with nearly 15 per cent of the annual exports already recorded in the first quarter. Addressing the Board of Trade meeting in New Delhi, Mr Goyal noted that this will require goods exports to rise from about 440 billion dollars to around 530 billion dollars and services exports to increase from roughly 421 billion dollars to about 470 billion dollars. He further said that it expected that merchandise exports growth will show 15 per cent growth and services exports is about 10 to 11 per cent in the first quarter. The Minister noted that India’s export strategy is being built around a stronger, more inclusive approach in which every state, district, and industry segment is treated as equally important. He said that the government is working to ensure that micro, small, medium, and large industries all have the opportunity to benefit from the country’s export push. Mr Goyal highlighted that the Central Government is planning to expand the export base beyond the traditional hubs by making every district in the country an export hub. The Minister emphasized that the government will depute trained nodal officers in districts to guide local businesses, especially MSMEs, on export opportunities, documentation, and market access. He added that these officers will be trained for four to six months in Delhi and will be equipped with data and support systems to handhold exporters.

**BYTE-PIYUSH GOYAL**

He also highlighted the government is also simplifying procedures, reducing compliance burdens, and improving the ease of doing business to support the export ecosystem. Mr Goyal emphasized the role of the export promotion mission in helping businesses with branding overseas, warehouses, and exhibitions abroad, and urged exporters to make full use of newly operational and upcoming Free Trade Agreements (FTA), including those with Oman, Switzerland, the UAE, and the UK. He further said India is increasingly seen as a secure and attractive partner for global trade, but achieving the next level of growth will require scale, quality, outreach, and collective effort from industry and government alike.

Meanwhile, speaking to the media on the sidelines of the meeting, Mr Goyal said that Free Trade Agreements with 38 developed countries have opened new opportunities for Indian exports and strengthened the country's access to global markets. He added that there is growing interest across the world in deepening trade and economic partnerships with India. Referring to recent engagements with countries including Japan, Greece and the United Kingdom, he said India is actively engaging with global leaders and industries to further strengthen trade ties. He expressed confidence that these efforts will help accelerate India's exports in the coming month.

**<><>SUPARNA/ARZOO/1827**

**SANJIO EP-I 03.07.2026**

**PM-INDONESIA AUSTRALIA NEW ZEALAND VISIT**

Prime Minister Narendra Modi will be on a six day visit to Indonesia, Australia and New Zealand from Monday. Briefing media in New Delhi this evening, Secretary (East) in Ministry of External Affairs Rudendra Tandon informed that Mr Modi will be in Indonesia from 6th to 8th of this month and his main engagements will be in Jakarta, but the Prime Minister will also visit a cultural and historic city Yogyakarta. He said, in Yogyakarta, Mr Modi will go to the Prambanan Temple complex. The Secretary said, India and Indonesia will be collaborating on the conservation work there. He said, the visit of the Prime Minister to Indonesia will very much be a continuation of the discussions on various bilateral tracks of cooperation that began when President Prabowo visited India as the Guest of Honour for the 2025 Republic Day celebrations. The Secretary said, Indonesia has always played an important role in the security and stability of the Malacca Strait maritime zone. Mr Tandon said, this is a very important maritime zone for India, as it represents one of the country's most important sea lanes of communication. He said, it is significant not only for India as an Indian Ocean nation, but probably for the global economy as well.

The Secretary (East) said, the second leg of the visit will be to

Australia from 8th to 10th of this month. He said, Mr Modi will reach Melbourne where he will participate in the third India-Australia Annual Summit. Mr Tandon said, the conversations will cover emerging areas of the bilateral relations, in particular the critical minerals, the cybersecurity domain, supply chain resilience, emerging technologies, and others.

On the third and last leg of his three nation visit, Mr Modi will be in New Zealand from 10th to 11 July. Mr Tandon said, Prime Minister Narendra Modi will hold talks with his New Zealand counterpart Christopher Luxon. The Secretary (East) said, the visit to New Zealand will be the first visit by the Indian Prime Minister in 40 years.

**<><> SUPARNA/PHONE/ANUPAM/1754**

**SANJIO EP-I 03.07.2026**

**JITENDRA SINGH-DAKSH**

Minister of Personnel, Public Grievances and Pensions Dr. Jitendra Singh today said that India's Whole of Government approach calls for convergence of diverse individual and institutional capacities, where institutions and professionals contribute their respective strengths and expertise towards common national goals. The Minister said this at the inauguration of the third batch of DAKSH (Development of Aspiration, Knowledge, Succession and Harmony) in New Delhi. DAKSH is a year-long leadership development programme for senior executives of Central Public

Sector Enterprises, organised jointly by the Capacity Building Commission and the Standing Conference of Public Enterprises. Dr Singh said that capacity building must create synergy across institutions to prepare governance systems capable of meeting the aspirations of Viksit Bharat by 2047. He also appreciated the increasing representation of women officers in the current batch, describing it as a positive reflection of India's changing leadership landscape. The Minister said that the Capacity Building Commission is uniquely positioned to strengthen both individual competencies and institutional convergence by bringing together different categories of public functionaries on common learning platforms. Describing DAKSH as a natural extension of this evolving capacity-building ecosystem, Dr. Singh said that the programme is preparing the next generation of leadership for India's public sector enterprises. He further recommended stronger collaboration with premier academic institutions and domain-specific centres of excellence so that leadership programmes can be tailored to the specialised requirements of different public sector enterprises. He said that when India celebrates 100 years of Independence in 2047, institutions like the Capacity Building Commission and SCOPE will take pride in having contributed meaningfully to the journey towards Viksit Bharat.Chairperson, Capacity Building Commission, S. Radha Chauhan said that leadership development today extends beyond enhancing individual capabilities to strengthening organisational and institutional capacities capable of adapting to rapidly evolving technologies and governance models. She said the Commission is integrating future-oriented themes such as Artificial Intelligence, emerging technologies and institutional

adaptability into its capacity-building framework while systematically documenting participant feedback to continuously improve leadership programmes.

**<><>ANUPAM/RISHU/1735**

**03.07.2026**

**DAY- IMD WEATHER**

The India Meteorological Department (IMD) has issued red alert for heavy to very heavy rainfall over Gujarat, Konkan, Goa, Madhya Maharashtra, Odisha and West Madhya Pradesh till tomorrow. It has also predicted thunderstorms accompanied by lightning over Chhattisgarh, East Madhya Pradesh, Uttar Pradesh and Vidarbha. More from our correspondent:

**(VC- VISHNU)**

***According to IMD, heavy to very heavy rainfall is expected over Uttar Pradesh, Bihar, Andhra Pradesh, Gangetic West Bengal, Karnataka, Jammu and Kashmir, Ladakh, Tamil Nadu, Puducherry, Karaikal, Telangana and North Eastern parts of the country till tomorrow. Similar conditions will also prevail over Chhattisgarh, Coastal Karnataka, East Madhya Pradesh, East Rajasthan, Himachal Pradesh, Kerala, Mahe, Uttarakhand and Vidarbha for the day. The weather agency noted that thunderstorms accompanied by lightning and gusty winds is likely to prevail over Delhi, Haryana, Punjab, Chandigarh, Rajasthan, Andaman and Nicobar Islands, Gujarat and Jharkhand till tomorrow.***

***Meanwhile, The Met department has said that Arunachal***

***Pradesh, Assam and Meghalaya will experience hot and humid conditions till Monday. WITH SAUMYA SHARAN, THIS IS VISHNU PS, FOR AKASHVANI NEWS, DELHI.***